## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



గచ్చిబౌలి: గచ్చిబౌలి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ పివిబి వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐఐఆర్‌ఎం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

- ఎన్ వీడియా 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వజ్రమ్ అపార్ట్‌మెంట్స్, వైజయంతి అపార్ట్‌మెంట్స్, ఎన్‌వడియా, నానక్‌రాంగూడ, ప్రైమ్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

### ఉచిత వైద్యశిబిరం

ఆల్విన్‌కాలనీ: భాగ్యనగర్ కాలనీలోని ఏఎస్‌రాజు నగర్ కమ్యూనిటీ హాలులో యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో గుండె, పల్మనాలజీ, ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ చికిత్స అందించనున్నారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. అపాయింట్‌మెంట్ కోసం ఫోన్ 9154975810 నంబర్లో సంప్రదించాలి.

### పాజిటివ్ నిల్

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఇద్దరికి కరోనా పరీక్షలు నిర్వహించగా ఎవరికి కూడా పాజిటివ్ రాలేదని వైద్యులు అరవింద్ పేర్కొన్నారు.

### 24 గంటలు వైద్యం అందించే ఆసుపత్రులు

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో 24 గంటల పాటు వైద్యం అందించే ఆసుపత్రుల వివరాలు.

| | |
|---|---|
| హైలైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ | :88852 62138 |
| శ్రీకర ఆస్పత్రి | :040 4747 0000 |
| ప్రణామ్ ఆస్పత్రి | :040 2304 2777 |
| హీలెక్స్ ఆసుపత్రి | :040 4200 7070 |
| లక్ష్మి చిల్డ్రన్ ఆసుపత్రి | :040 2303 9733 |
| అంకుర చిల్డ్రన్ ఆసుపత్రి | :040 4939 9999 |
| ఉద్భవ ఆసుపత్రి | :040 6782 0172 |
| సిద్ధార్థ ఆసుపత్రి | :79933 33301 |

### కేంబ్రిడ్జి అవార్డులు ప్రదానం

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ విద్యాసంస్థ కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డుల ప్రదాన కార్యక్రమం సందడిగా సాగింది. మాదాపూర్‌లోని నోవాటెల్ హోటల్‌లో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. దేశవ్యాప్తంగా 187 మంది ఔట్ స్టాండింగ్ లెర్నర్, ,48 మంది టాప్ ఇన్ ద వరల్డ్ అవార్డులను గెలుచుకున్నారు. ఈ 48 మంది విజేతలలో, 22 మంది విద్యార్థులు మేథమెటిక్స్‌లో అసాధారణ ప్రదర్శన కనబరిచారని సంస్థ ఎండి అరుణ్ రాజమణి ఈ సందర్భంగా తెలిపారు. మెట్రో నగరాల్లో జరిగే ఈ వార్షిక అవార్డుల వేడుకని సంస్థ ఈసారి నగరంలో నిర్వహించింది.

### అన్నమయ్య స్వరార్చన



మాదాపూర్: మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో శనివారం సునీతాఐశ్వర్య అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. అన్నమయ్య స్వరార్చనలో భాగంగా కంటీ శుక్రవారం, వినాయక నీమూర్తికే కీర్తనలు ఆలపించారు. వయోలిన్ శ్రీధ్రువ, మృదంగం అవినాష్ సంగీత సహకారాన్ని అందించారు. అనంతరం కళాకారులను సత్కరించారు.

### అలరిస్తున్న సంగీతోత్సవాలు




మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ త్యాగరాజ సంగీతోత్సవాలు అలరిస్తున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం విద్వాన్ భాగవతుల సుధాకర్ కీర్తనలను ఆలపించారు. విదూషి లహరి కళ్యాణి రాగం పాడారు. వీరికి వయోలిన్ దినకర్, మృదంగం బీవీఎస్ ప్రసాద్, మోర్సింగ్ శ్రీనివాస గోపాలన్‌లు సంగీత సహకారం అందించారు.

# పాత బండ్లు..రోడ్లపై..

## ఇరుకుగా మారిన ప్రధాన రహదారులు



మాదాపూర్‌లో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన పాడైన వాహనాలు



రాత్రి సమయాలలో మరింత కష్టం...



మాదాపూర్: ప్రధాన రోడ్ల పపక్కన పాడైన వాహనాలను నిలిపి ఉంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటీ హబ్ కావడంతో ఉద్యోగులు బిజీబిజీగా రాకపోకలుంటాయి. అలాంటి ఏరియాలో పాడైన వాహనాలను ఉంచడంతో ట్రాఫిక్ జామ్ అయ్యి కార్యాలయాలకు సమయానికి చేరుకోలేకపోతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాదాపూర్‌లోని సాయినగర్, చంద్రనాయక్ తండా, అయ్యప్ప సొసైటీ తదితర ప్రాంతాలలో ప్రధాన రోడ్ల పక్కన చెత్తకుప్పలుండగా..ఇక వాహనాలను పెట్టడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై ఉంచిన వాహనాలను తొలగించాలని కోరుతున్నారు.

- మాదాపూర్‌లో 60 అడుగుల రోడ్డు, 40 అడుగుల రోడ్డు, 20 అడుగుల రోడ్ల పక్కన పనికిరాని వాహనాలను ఉంచడంతో ప్రధాన రహదారులు ఇరుకుగా మారుతున్నాయి.
- ప్రధాన రహదారుల పక్కన కార్ వాష్, మెకానిక్ షెడ్‌లను నిర్మించి పనికి రాని వాహనాలను రోడ్లపై ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ పెడుతున్నారు.
- తగినంత స్థలం లేకపోవడంతో మరమ్మతులు చేసేందుకు వాహనాలు ఎక్కువగా రావడంతో యజమానులు ఎక్కడ పడితే అక్కడ పెడుతున్నారు.
- దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.
- స్థానికులు దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.
- మంజీరానీరు సరఫరా చేసే వాహనాలు సైతం రోడ్డుపై పెడుతున్నారన్నారు.
- హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపరాదని, వాటిని పెట్టుకునేందుకు ప్రత్యేక స్థలాలను కేటాయించినట్టు మేనేజర్ యాదయ్య తెలిపారు.
- అత్యవసర సమయాలలో అంబులెన్స్‌లు సైతం తిరగడానికి వీలు లేకుండా పోతుందన్నారు.
- చందానాయక్ తండా ప్రధాన రహదారి 60 అడుగుల రోడ్డులో మంచినీరు సరఫరా చేసే వాహనంతో పాటు తోపుడు బండిని అడ్డంగా ఉంచడం..దీనికి తోడు రోడ్డుపై భవన నిర్మాణ యజమానులు రోడ్డుపై అడ్డంగా ఐరన్, ఇసుక, కంకర లాంటివి పోస్తున్నారు. దీంతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది.
- ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మాదాపూర్ చందానాయక్ తండా ప్రధాన రహదారి 60 అడుగుల రోడ్డులో వాహనం, తోపుడు బండి, రోడ్డుపై నిర్మాణసామగ్రి

# పది విద్యార్థులకు అల్పాహారం..

**రూ.15 లక్షలు ఇచ్చిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు: పదో తరగతి విద్యార్థులకు 75 రోజుల పాటు అల్పాహారం అందించేందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ.15 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 1947 మంది విద్యార్థులకు అల్పాహారం ఇవ్వనున్నారు. కాగా శనివారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు జెమినీ కుమారి, విజయ, రాథోడ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమీక్ష

పటాన్‌చెరు: గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోయే వేడుకలకు సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య, తహసీల్దార్ పరమేశం, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలి

పటాన్‌చెరు టౌన్: వీఓఏలకు కనీస వేతనం రూ.15 వేలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ... ప్రస్తుతం వీఓఏలకు రూ. 2900 సెర్ప్ ద్వారా గౌరవ వేతనం.. గ్రామ సమాఖ్య ద్వారా రూ.2 వేలు వస్తున్నాయన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వారికి వేతనాలు పెంచే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## హుడాకాలనీలో కార్పొరేటర్ పర్యటన



నల్లగండ్ల హుడాకాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శేరిలింగంపల్లి: కాలనీల్లో నెలకొన్న సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగండ్ల హుడాకాలనీలో ఆయన స్థానికులతో కలిసి శనివారం పాదయాత్ర చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగండ్ల హుడాకాలనీలో మురుగుకాలువ పనులు చేపడుతామన్నారు. అనంతరం పార్కు స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కు, క్రీడాప్రాంగణం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతునాయక్, తిరుపతి, జలేందర్‌రెడ్డి, రంజిత్‌పూరి, కృష్ణమూర్తి, రంగస్వామి, వెంకటేష్, సాయిగ్రీన్ మెడోస్ అపార్ట్‌మెంట్ వాసులు అమర్, భార్గవ్, దొరబాబు, రాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సంస్థలతో యూనివర్సిటీ ఫెయిర్

- మేరు యూనివర్సిటీ వేదికగా 6 దేశాల ప్రతినిధులు

సాక్షి,సిటీబ్యూరో: విదేశాల్లోని జేవియర్, జేమ్స్ కుక్, స్వాన్సీ వంటి విశ్వవిద్యాలయాలతో పాటు దేశంలోని అశోక, క్రైస్ట్, మణిపాల్ తదితర విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రతినిధులతో నగరంలో నిర్వహించిన మేరు యూనివర్సిటీ ఫెయిర్ ఘనంగా జరిగింది. శనివారం మియాపూర్‌లోని మేరు ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా ఏర్పాటు చేసిన యూనివర్శిటీ ఫెయిర్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 50కి పైగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. సైన్స్, మ్యాథ్, ఇంజనీరింగ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, డిజైన్, హ్యుమానిటీస్ తదితర విభాగాల్లో యూనివర్సిటీ ప్రవేశాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ బిజు బేబీ మాట్లాడుతూ., డిజైన్, లా, హాస్పిటాలిటీ, లిబరల్ ఆర్ట్స్, లైఫ్ సైన్సెస్ వంటి విభిన్న అంశాలపై ప్రత్యేక వర్క్‌షాప్‌లలో తల్లిదండ్రులు, విద్యార్థులకు సూచనలు, సలహాలు అందించారని తెలిపారు. నగరం వేదికగా ఏర్పాటు చేసిన యూనివర్సిటీ ఫెయిర్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ యూనివర్సిటీ ప్రతినిధులు హాజరవ్వడం అభినందనీయమని సంస్థ ప్రిన్సిపాల్ సత్యకి బెనర్జీ పేర్కొన్నారు.

## ఎగ్జిబిషన్‌కు వెళ్తున్నానని ..విద్యార్థి అదృశ్యం

పటాన్‌చెరు టౌన్: స్కూల్ ఎగ్జిబిషన్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన పదో తరగతి విద్యార్థి అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడు(15) ఓ ప్రైవేట్ స్కూల్ లో చదువుతున్నాడు.ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీన స్కూల్ ఎగ్జిబిషన్‌కు బాసర వెళ్తున్నామని రూ.రెండు వేలు తీసుకొని వెళ్లాడు.కాగా టూర్‌కు వెళ్లిన విద్యార్థులు 11వ తేదీ సాయంత్రం వచ్చారు. దీంతో బాలుడికి ఫోన్ చేస్తే విజయవాడలో ఉన్నానని తెలిపాడు.తిరిగి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో తెలిసిన వారి వద్ద,బంధువుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ఘటనలో.. తండ్రి తిట్టాడంటూ..**

జీతం డబ్బులు ఇంట్లో ఇవ్వడం లేదని తండ్రి తిట్టడంతో కుమారుడు అదృశ్యమైన సంఘటన అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...అమీన్‌పూర్ పరిధిలోని నర్రగూడెంకు చెందిన కాంతయ్య కుమారుడు హరీష్(24) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. జీతం ఇంట్లో ఇవ్వకపోవడంతో ఈ నెల 5వ తేదీ హరీష్‌ను తండ్రి తిట్టాడు. దీంతో కోపంతో హరీష్ దుస్తులు, సర్టిఫికెట్లను తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయాడు ,ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. తిరిగి రాకపోవడంతో అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ లో తండ్రి ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం హానికరం

**పొగాకు నియంత్రణ విభాగం అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి**

పటాన్‌చెరు టౌన్: పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం అధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలో బస్టాండ్, కళాశాలల వద్ద అదేవిధంగా ముత్తంగి రింగ్ రోడ్డు వద్ద జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు తాగే వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జర్దా, తంబాకు, పాన్ మసాలా వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోస, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్ చేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పబ్లిక్ ప్లేస్‌ల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాములు నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసినందుకు జరిమానా విధించిన దృశ్యం

## పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి




కార్యక్రమంలో 'ఆధార్' చీఫ్ ఆర్కిటెక్ట్ డాక్టర్ ప్రమోద్ వర్మ, ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొ.పీజే నారాయణన్, ఆర్ అండ్ డీ డీన్ ప్రొఫెసర్ జవహర్ తదితరులు

రాయదుర్గం: భారతదేశం యొక్క డిజిటల్ గుర్తింపు కార్యక్రమం 1.3 బిలియన్ల కంటే ఎక్కువ మందిని విజయవంతంగా కవర్ చేసిందని 'ఆధార్' చీఫ్ ఆర్కిటెక్ట్ డాక్టర్ ప్రమోద్ వర్మ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో ఆర్ అండ్ డీ షోకేస్ కార్యక్రమంలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 'బిల్డింగ్ ఫర్ ఏ బిలియన్: ఇండియాస్ జర్నీ ఇన్ బిల్డింగ్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అనే అంశంపై ఆయన ప్రత్యేక ఉపన్యాసం చేశారు. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజేనారాయణన్ మాట్లాడుతూ పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలన్నారు. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ ఆర్ అండ్ డీ డీన్ ప్రొఫెసర్ సివి జవహర్ ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు ట్రిపుల్‌ఐటీ ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీ 'ఆర్ అండ్ డీ షోకేస్'



రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఆర్ అండ్ డీ షోకేస్-2023' అందరినీ ఆలోచింపచేసింది. శనివారం గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లో విద్యార్థులు రూపొందించిన పరిశోధన పోస్టర్లు, డెమోలు, నమూనాలను ప్రదర్శించారు. 28 పరిశోధనా కేంద్రాల నుంచి 300కు పైగా ఎగ్జిబిట్లను ప్రదర్శించి వివరించారు. ముఖ్యంగా ఈ ప్రదర్శనలో డ్రోన్ల తయారీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజే నారాయణన్ మాట్లాడుతూ ప్రస్తుతం సిల్వర్‌జూబ్లీ చేసుకుంటున్న తరుణంలో ఈ ఏడాది ఆర్ అండ్ డీ షోకేస్‌లో విద్యార్థుల ప్రదర్శనలకు ప్రత్యేకత ఉందన్నారు.

రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలలో పాల్గొన్న విద్యార్థులు



## విద్యార్థులకు ఆర్ట్ పోటీలు

శేరిలింగంపల్లి/రాయదుర్గం: పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకే 'పరీక్షా పే చర్చా' కార్యక్రమమని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జీ, జీవైఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ గజ్జెల యోగానంద్ పేర్కొన్నారు. 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో భాగంగా జీవై ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాయదుర్గం, లింగంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్ట్ పోటీలను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేలా చేయడానికి ప్రతియేటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మూల అనిల్‌గౌడ్, కాంచనకృష్ణ, రమేష్ సామిశెట్టి, రాజుశెట్టి, కృష్ణ ముదిరాజ్, సత్య, చంద్రమోహన్, నరేందర్, నరేందర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉర్దూ మీడియం పాఠశాలలో..**

మియాపూర్: చందానగర్‌లోని వేముకుంట ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బా విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష-పే చర్చ కార్యక్రమంలో భాగంగా 9,10 తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు మువ్వా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్‌రావు, రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శులు అనిల్‌కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డిలు హాజరై విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.



## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మియాపూర్ : మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంకు చెందిన 16 మంది లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. సంక్షేమమే ధ్యేయంగా సీఎం ముందుకు సాగుతున్నారని తెలిపారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్‌ల అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, గౌతమ్‌గౌడ్, నాయకులు గోపాల్‌రావు, వెంకటేష్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ